# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–3 19, డిసెంబరు, 2014

నల్లగొండ జిల్లా సూర్యాపేట నియోజకవర్గంలోని దూరజ్‌పల్లిలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే పెద్దగట్టు జాతర ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ. 2. 10 కోట్లు విడుదల చేసింది. ఇందుకు సంబంధించి శుక్రవారం జిఓ విడుదలయ్యింది. విద్యాశాఖ మంత్రి జగదీష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఈ నిధులు విడుదల చేశారు. మంచినీటి ఏర్పాట్లకు రూ. 10 లక్షలు, టాయిలెట్లు, డ్రస్సింగ్ రూమ్‌ల కోసం రూ. 20 లక్షలు, గుడి పనుల కోసం రూ. 30 లక్షలు, పెద్దగట్టు చుట్టూ మిగిలి వున్న రొడ్డు పనుల కోసం రూ. 30 లక్షలు, ట్యాంక్‌బండ్ అభివృద్ధి, అధునీకరణ కోసం రూ. 25 లక్షలు, కొనేరుకు మెట్లు నిర్మించడానికి రూ. 20 లక్షలు, తలనీలాల షెడ్డు, భక్తుల షెడ్డుల కోసం రూ. 25 లక్షలు, విద్యుద్దీకరణ కోసం రూ. 20 లక్షలు, యాదవుల సంప్రదాయ దుస్తులు, ఇతర పరికరాల సరఫరాకు రూ. 10 లక్షలు, క్యూ కాంప్లెక్సుల నిర్మాణానికి రూ. 20 లక్షలు ఖర్చు చేయనున్నారు.

దేవాదాయ శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతిరాజ్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులు సమన్వయంతో జాతర ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం